# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 122 గుంటూరు, సోమవారం 12- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు


98497 07349


## విశాఖ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీస్తే సహించేది లేదు

# సీఎం వార్నింగ్

**అమరావతి, జనవరి 11 క్రైమ్ కౌంటర్ న్యూస్):** విశాఖపట్నం బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీస్తే సహించేది లేదని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఆదివారం ఉదయం స్థానిక జగదాంబ సెంటర్‌లో మహిళపై దాడి కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబు ఆదివారం అమరావతిలో స్పందించారు. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసిన విశాఖపట్నం నగర పోలీసులపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. స్పష్టమైన ఆధారాలు లేకున్నా ఈ దాడి కేసును ఛేదించారంటూ వారికి సీఎం చంద్రబాబు కితాబు ఇచ్చారు. ఇంతకీ ఏం జరిగిందంటే..

విశాఖపట్నంలో ఇవాళ(ఆదివారం) ఓ యువతి ఆఫీస్‌కు నడిచి వెళ్తోంది. జగదాంబ సెంటర్‌లో థియేటర్ సమీపంలో ఉన్న రాజాసాబ్ సినిమా పోస్టర్‌ను ఫొటో తీసింది. ఆ సమీపంలో మాలధారణలో ఉన్న వ్యక్తి.. ఆమె వద్దకు వచ్చి గట్టిగా అరవడం ప్రారంభించాడు. తొలుత అతడు సమీపంలోని ఆటో డ్రైవర్లపై అరుస్తున్నాడని భావించింది. ఆ కొద్దిసేపటి తర్వాత.. ఆమె వద్దకు వచ్చి చెంపపై కొట్టి.. నోటికొచ్చినట్లు బూతులు తిట్టి వెళ్లిపోయాడు. ఈ ఘటనలో ఆమె కళ్ల అద్దాలు పగిలిపోయాయి. ఊహించని ఈ ఘటనతో యువతి భయాందోళనకు గురైంది.



అసలు తనను అతడు ఎందుకు కొట్టాడో కూడా తెలియదని ఆవేదన వ్యక్తం చేస్తూ.. జరిగిన ఘటనపై వీడియోలో వివరిస్తూ.. సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. అంతేకాదు.. ఈ ఘటన జరిగిన సమయంలో ఆ పరిసర ప్రాంతంలో ఉన్న వారెవరూ కనీసం స్పందించలేదంటూ కన్నీటి పర్యంతమవుతూ వివరించింది. ఈ జరిగిన విషయాన్ని తన ఆఫీస్‌లోని సహచరులకు ఫోన్ ద్వారా వివరించింది.

దాంతో వారంతా జగదాంబ సెంటర్‌కు వచ్చి సదరు యువతిని తీసుకెళ్లారు. అనంతరం ఈ ఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు జగదాంబ సెంటర్‌కు చేరుకుని.. సమీపంలోని సీసీ ఫుటేజ్‌లను పరిశీలించారు. యువతిపై దాడి చేసిన వ్యక్తిని కొన్ని గంటల్లోనే అరెస్ట్ చేశారు. ఆ తర్వాత అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే దాడి చేసిన వ్యక్తి మానసిక పరిస్థితి బాగోలేదని పోలీసులు వివరించారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు పైవిధంగా స్పందించారు.


## పవన్ కల్యాణ్‌కు

# 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' బిరుదు



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 11,** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ యుద్ధ కళల్లో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. జపాన్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక 'టకెడా షింగెన్ క్లాన్'లో ప్రవేశం పొందిన తొలి తెలుగు వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. మార్షల్ ఆర్ట్స్‌లో ఆయనకున్న అసాధారణ నైపుణ్యానికి గుర్తింపుగా గోల్డెన్ డ్రాగన్స్ సంస్థ ఆయనకు 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' అనే విశిష్ట బిరుదును ప్రదానం చేసింది. ప్రాచీన జపనీస్ కత్తిసాము కళ అయిన 'కెంజుట్సు'లో పవన్ నైపుణ్యానికి జపాన్‌కు చెందిన 'సోగో బుడో కన్‌రి కై' సంస్థ 'ఫిఫ్త్ డాన్' పురస్కారాన్ని అందించింది. అంతేకాకుండా, జపాన్ వెలుపల 'సోకే మురమత్సు సెన్సై'కి చెందిన 'టకెడా షింగెన్ క్లాన్'లో ఆయనకు ప్రవేశం లభించింది. ప్రముఖ బుడో నిపుణుడు హాన్షి ప్రొఫెసర్ డాక్టర్ సిద్ధిక్ మహ్మూదీ మార్గదర్శకత్వంలో 'కెండో'లో కూడా ఆయన ఉన్నత స్థాయి శిక్షణ పొందారు. చిన్నతనం నుంచే మార్షల్ ఆర్ట్స్ పట్ల ఆసక్తి పెంచుకున్న పవన్, మూడు దశాబ్దాలుగా క్రమశిక్షణతో సాధన చేస్తున్నారు. చెన్నైలో కఠిన శిక్షణ తీసుకోవడమే కాకుండా, జపనీస్ సమురాయ్ యుద్ధ సంప్రదాయాలపై లోతైన అధ్యయనం చేశారు. తన సినిమాలలో యుద్ధ కళలను ప్రదర్శించి, వాటికి తెలుగునాట విస్తృత ప్రజాదరణ

2 లో



## క్యూబాకు ట్రంప్

# వార్నింగ్!

**ఇంటర్నెట్ డెస్క్:** వెనెజువెలా మిత్రదేశం క్యూబాకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం వార్నింగ్ ఇచ్చారు. వెనెజువెలా నుంచి ఇకపై క్యూబాకు పైసా కూడా అందదన్నారు. వెనెజువెలా ముడి చమురు చుక్క కూడా చేరదని తేల్చి చెప్పారు. ఇకపై క్యూబా ఒప్పందాలు అమెరికాతోనేనని

2 లో

## డిప్యూటీ సీఎం పవన్‌కు మంత్రి లోకేశ్

# అభినందనలు

**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 11,** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అరుదైన ఘనత సాధించడంపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రశంసలు కురిపించారు. పురాతన జపనీస్ కత్తిసాము కళ 'కెంజుట్సు'లో పవన్ అధికారికంగా ప్రవేశం పొందారని, ఈ సందర్భంగా ఆయనకు మనఃపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని లోకేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు లోకేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. "పురాతన జపనీస్ కత్తిసాము కళ 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం పొందిన పవనన్న జిజ్ఞాస అద్భుతం. తెలుగు



2 లో

# ఆ ప్రాజెక్టుతో సీమను సస్యశ్యామలం



**అమరావతి, జనవరి 11 క్రైమ్ కౌంటర్ న్యూస్):** సముద్రంలోకి వృథగా పోతున్న నీటిని రాయలసీమకు తరలించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే పోలవరం- నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ భారీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. సోమవారం నాడు పోలవరం- నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టులో వాదోపవాదాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి నిమ్మల రామానాయుడు రాజధాని అమరావతిలో ఇవాళ(ఆదివారం) ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏపీ ప్రభుత్వం తరఫున బలమైన వాదనలు వినిపించాలని ఈ సందర్భంగా లీగల్ టీమ్‌కు మంత్రి నిమ్మల సూచించారు. ఈ కేసు విచారణకు సంబంది ంచిన అన్ని రికార్డులు లీగల్ టీమ్‌కు అందజేయాలని నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రతీ ఏటా సముద్రంలో వృథగా కలుస్తున్న 3 వేల టీఎంసీల నీటిలో.. 200 టీఎంసీలు మాత్రమే తీసుకునేలా ఈ ప్రాజెక్టును ప్రతిపాదించామని ఈ సందర్భంగా మంత్రి నిమ్మల వివరించారు. +ఔణు అవార్డు ప్రకారం మిగిలిన నీటిని

2 లో

## ఏపీ రాజధాని అమరావతిపై వెంకయ్య నాయుడు

# కీలక వ్యాఖ్యలు



**జనవరి 11 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి.. ఏపీ రాజకీయాల్లో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. రాజధాని అమరావతిపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో.. ఏపీ పాలిటిక్స్‌లో అమరావతి మరోసారి చర్చనీయాంశమైంది. అమరావతి రెండో విడత భూసమీకరణపై స్పందిస్తూ జగన్ చేసిన వ్యాఖ్యలు.. వాటికి కౌంటర్‌గా ఏపీ మంత్రుల ఎదురుదాడితో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అమరావతి మరోసారి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఈ క్రమంలోనే అమరావతిపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా స్వర్ణభారత్ ట్రస్టులో ఉత్సవాలు నిర్వహించారు. ముచ్చింతల్‌లోని స్వర్ణభారత్ ట్రస్టులో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పాల్గొన్నారు. ఈ

2 లో

## అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుపై


# రాజకీయ రచ్చ

**జనవరి 11 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీ రాజధాని అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు అంశం రాజకీయంగా చర్చకు కారణమవుతోంది. ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు గురించి బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, మెమోరియల్ పార్క్ అభివృద్ధి పేరుతో ప్రభుత్వం కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేస్తోందని బోడె రామచంద్ర యాదవ్ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగోలేదన్న రామచంద్రయాదవ్.. ఉద్యోగులకు జీతాలు చెల్లించేందుకు, మాజీ ఉద్యోగులకు పింఛన్లు ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం అప్పులు చేయాల్సి వస్తోందన్నారు. ఇంత దారుణమైన పరిస్థితిలో, ప్రజలు కష్టపడి

2 లో



# 'ఇదేం తీరు ?'..



**విజయవాడ, జనవరి 11 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అంశంపై వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు, వివాదాలు అనవసరమని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు, సీనియర్ నేత బి.వి.రాఘవులు హితవుపలికారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడి 15 ఏళ్లు అవుతున్నా ఇంకా రాజధాని అంశంపై వివాదాలు లేవనెత్తడం సరికాదని ఆయన స్పష్టం చేశారు.

2 లో

# పవన్ కల్యాణ్‌కు 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' బిరుదు

కల్పించారు.ప్రస్తుతం పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, సినిమాల్లోనూ కొనసాగుతున్నారు. ఆయన నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్ల విడుదలకు సిద్ధమవుతుండగా, సురేందర్ రెడ్డి దర్శకత్వంలో మరో చిత్రం రూపుదిద్దుకుంటోంది. ఈ అంతర్జాతీయ పురస్కారం యుద్ధ కళల పట్ల పవన్‌కు ఉన్న అంకితభావానికి, పట్టుదలకు నిదర్శనంగా నిలుస్తోంది.

# క్యూబాకు ట్రంప్ వార్నింగ్!

కూడా అన్నారు. ఆలస్యం కాకమునుపే తమతో డీల్ కుదుర్చుకోవాలని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా ట్రంప్ హెచ్చరించారుఇప్పటివరకూ వెనెజువెలా నుంచి ముడిచమురు, డబ్బు క్యూబాకు చేరాయని ట్రంప్ చెప్పారు. ఇందుకు బదులుగా వెనెజువెలా నియంతలకు క్యూబా భద్రతను కల్పించిందని అన్నారు. ఇకపై ఇలాంటివి సాగవని చెప్పారు. వెనెజువెలా ప్రజలకు ఇకపై అమెరికా అండగా ఉంటుందని చెప్పుకొచ్చారు. క్రిమినల్స్, వసూళ్లకు పాల్పడే వారి రక్షణ వెనెజువెలాకు అవసరం లేదని అన్నారు. కాబట్టి, చేతులు కాలక ముందే క్యూబా మేల్కొని అమెరికాతో డీల్ కుదుర్చుకోవాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అమెరికా ఆంక్షలను తట్టుకునేందుకు క్యూబా, వెనెజువెలాలు ఇప్పటివరకూ కలిసి నడిచాయి. అయితే, మదురోను అమెరికా సైన్యం అదుపులోకి తీసుకోవడం, వెనెజువెలా వ్యవహారాలన్నీ ఇకపై తమ కనుసన్నల్లోనే అని చెప్పడంతో క్యూబాకు చిక్కులు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ హెచ్చరికలకు మరింత ప్రాధాన్యం పెరిగింది.వెనెజువెలా నిధులకు రక్షణగా..

అమెరికా అకౌంట్స్‌లోని వెనెజువెలా ముడిచమురు నిధులకు రక్షణగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక ఆదేశాలు జారీ చేశారు. కోర్టు కేసులు, ఇతర చర్యల ద్వారా ఈ నిధులను దారి మళ్లించకుండా ఆదేశాలు జారీ చేశారు. ఈ నిధులకు రక్షణ కల్పించడం వెనెజువెలా స్థిరత్వానికి, అమెరికా విదేశాంగ విధానానికి కీలకమని పేర్కొన్నారు. తమ ముడి చమురు అమ్మకాల ద్వారా వచ్చే రాబడిపై పూర్తి హక్కులు వెనెజువెలావే! అయితే, భద్రతా కారణాల రీత్యా నిధులను అమెరికా ట్రెజరీ అకౌంట్స్‌లో పెట్టారు.

# 'ఇదేం తీరు ?'..

దీనికి సంబంధించి రాఘవులు కీలక వ్యాఖ్యలు చేశారు.అమరావతిని రాజధా నిగా అందరూ(పార్టీలు, ప్రజలు) అంగీకరిం చారని.. ఇప్పుడు మళ్లీ వివాదం చేయడం అనవసరమని రాఘవులు అన్నారు. జగన్ మొదట్లో అమరావతిని రాజధానిగా అంగీకరించిన విషయాన్ని ఈయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. జగన్ ఇకనైనా తన తీరు మార్చుకోవాలని రాఘవులు సూచించారు. కృష్ణానది తీర ప్రాంతంలో అమరావతి ఉందా, లేదా? అనే చర్చకు ఇప్పుడు అర్థం లేదని.. రాజధాని నిర్మాణ పనుల్లో లోపాలు, అవినీతి ఉంటే వాటిని ప్రశ్నించాలని హితవుపలికారు. రాజధానిని అంగీకరించి, త్వరగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం, కేంద్రంపైనా ఒత్తిడి తెచ్చేలా సహకరించాలని రాఘవులు సూచించారు.

అటు, రాయలసీమ ఎత్తిపోతల పథకం, పోలవరం వంటి అంశాల గురించి చంద్రబాబుపై జగన్ చేస్తున్న వ్యాఖ్యలను కూడా రాఘవులు విమర్శించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చెప్పిన వెలిగొండ, హంద్రీ నీవా, గాలేరు ప్రాజెక్టులు ఇంకా పూర్తికాలేదని, ఇలాంటి సమయంలో లేని ప్రాజెక్టుల గురించి అనవసర రాద్ధాంతం చేసి ప్రజలకు అన్యాయం చేయవద్దని ఆయన అన్నారు. పోలవరం పేరుతో వైఫల్యాలు ఎత్తిచూపడం సరికాదని జగన్ కు బి.వి.రాఘవులు సూచించారు.

# ఏపీ రాజధాని అమరావతిపై వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు

సందర్భంగా మాట్లాడిన వెంకయ్య నాయుడు.. సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపారు.

తెలుగు పండుగలు అన్నీ ప్రకృతితో ముడిపడి ఉన్నాయన్న వెంకయ్య నాయుడు.. భవిష్యత్ బాగుండాలంటే ప్రకృతితో కలిసి అందరూ జీవించాలని సూచించారు. పంటలు ఇంటికి చేరే సమయంలో ఈ సంక్రాంతి పండుగను జరుపుకుంటామని.. సంస్కృతిని మర్చిపోకూడదనే ఉద్దేశంతోనే ఏటా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు,ఈ క్రమంలోనే అమరావతి రాజధానిపై వెంకయ్య నాయుడు స్పందించారు. హైదరాబాద్ అద్భుతమైన నగరమన్న వెంకయ్య నాయుడు.. ఇలాంటి నగరమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా అవసరం ఉందన్నారు. హైదరాబాద్ తరహాలోఅమరావతి కూడా అభివృద్ధి చెందాలని వెంకయ్య నాయుడు ఆకాంక్షించారు. అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని వెంకయ్య నాయుడు అన్నారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా అందరూ రాజధాని నిర్మాణానికి సహకరించాలని సూచించారు.

అమరావతి అంటే విజయవాడ, గుంటూరు మాత్రమే కాదన్న వెంకయ్య నాయుడు.. ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమన్నారు. అమరావతి రాజధాని రాబోయే రోజులలో అంతర్జాతీయ స్థాయిలో పేరు సంపాదించుకుంటుందని వెంకయ్య నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. అమరావతి అన్ని ప్రాంతాలకు మధ్యలో ఉన్న ప్రాంతామన్న వెంకయ్య నాయుడు.. ఎలాంటి వివాదాలను సృష్టించొద్దని పిలుపునిచ్చారు,

మరోవైపు అమరావతి రాజధానిలో భవిష్యత్ అవసరాల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం రెండో విడత భూసమీకరణ చేపడుతోంది. రెండో విడతలో 16666 ఎకరాల భూమిని సమీకరిస్తున్నారు. ఇప్పటికే ఈ ప్రక్రియ మొదలైపోయింది. అయితే మొదటి విడతలో సేకరించిన భూమిని అభివృద్ధి చేసి రైతులకు అప్పగించకుండానే.. రెండో విడత భూసమీకరణ ఎందుకని వైఎస్ జగన్ ప్రశ్నించారు. రాజధాని నిర్మాణానికి 2 లక్షల కోట్లు అవసరం అవుతాయని.. ఆ డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే ఏపీలో వైసీపీ, టీడీపీ మధ్య మరోసారి రాజధాని రగడ మొదలైంది. ఈ క్రమంలో ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## డిప్యూటీ సీఎం పవన్‌కు మంత్రి లోకేశ్ అభినందనలు

వారి అభిమాన కథనాయకుడై సినీ రంగంలో బహుముఖ ప్రతిభతో పవర్ స్టార్ గా ఎదిగారు. రాజకీయాల్లో ప్రజాభిమానం సంపాదించారు. సినిమాల్లో ప్రవేశించక ముందే మార్షల్ ఆర్ట్సలో నిష్ణాతులయ్యారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం, ఎంత విజ్ఞానం సంపాదించినా ఇంకా కొత్త అంశాలు నేర్చుకోవాలనే పవనన్న తపన నేటి తరానికి స్ఫూర్తి" అని కొనియాడారు.

# పోలవరం-నల్లమల ప్రాజెక్టుతో సీమను సస్యశ్యామలం చేయడమే లక్ష్యం: మంత్రి నిమ్మల

వినియోగించే హక్కు ఆంధ్రప్రదేశ్‌కు ఉందని ఉన్నతాధికారులకు ఆయన సోదాహరణగా వివరించారు.

గోదావరి బేసిన్‌లో ఆంధ్రప్రదేశ్ దిగువ ప్రవాహ రాష్ట్రం కావడంతో, ఇతర రాష్ట్రాల హక్కులకు భంగం కలగకుండా మిగిలిన వరద నీటిని వాడుకోవచ్చునని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సాధ్యాసాధ్యాలపై కేంద్రానికి నివేదిక సమర్పించామని చెప్పారు. వారి సూచనల మేరకే మార్పులు చేస్తున్నామని మంత్రి నిమ్మల వివరించారు. డీపీఆర్‌కు సంబంధించిన టెండర్లు కేవలం ముందస్తు సన్నాహక చర్య మాత్రమేనని పేర్కొన్నారు. చట్టపరమైన అన్ని అనుమతులు వచ్చాకే పోలవరం–నల్లమలసాగర్ ప్రాజెక్టు చేపడతామని మంత్రి నిమ్మల ప్రకటించారు.

గోదావరిపై పోలవరం– నల్లమల్ల సాగర్ లింక్ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గోదావరి నది ప్రవహించే చివరి రాష్ట్రం ఏపీ. తెలంగాణ నుంచి ఏపీలోకి ప్రవేశించే ఈ నీరు.. అంతర్వేది వద్ద సముద్రంలో కలుస్తుంది. ఈ నీటిని వృథగా సముద్రంలో కలిసే కంటే.. ఆ మిగులు జలాలను పోలవరం– నల్లమల్ల లింక్ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమ పంపడం.. ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోంది.

అయితే ఈ లింక్ ప్రాజెక్ట్అబశ్రీశ్రీను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దాంతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై సుప్రీంకోర్టును తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కేసు విచారణ సుప్రీంకోర్టులో కొనసాగుతోంది. గత విచారణ సందర్భంగా జనవరి 12వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో ఆదివారం ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ సాయిప్రసాద్, అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ నరసింహామూర్తి, న్యాయవాదులతోపాటు ఇంటర్ స్టేట్ ఇరిగేషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుపై రాజకీయ రచ్చ

సంపాదించిన డబ్బును కాంస్య విగ్రహాల రూపంలో కరిగించడానికి ప్రయత్నించడం ప్రభుత్వ ప్రాధాన్యాలు ఎలా ఉన్నాయో తెలియజేస్తోందన్నారు.

ఒకవైపు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కోత విధిస్తున్నారని.. మరోవైపు అభివృద్ధి పనులకు డబ్బులు లేవని ప్రభుత్వం చెప్తోందన్నారు. ఇలాంటి పరిస్థితులలో 3500 టన్నుల కాంస్య విగ్రహాన్ని 1800 కోట్లు ఖర్చుచేసి ఏర్పాటు చేయాలని అనుకోవడం పాలనాపరమైన అవివేకమని విమర్శించారు. ప్రజలు పన్నులు చెల్లించడం ద్వారా వచ్చే ఆదాయం, ప్రభుత్వం తీసుకునే రుణాలను.. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి ఉపయోగించాలన్న రామచంద్ర యాదవ్.. రాజకీయ ప్రయోజనాలకు, రాజకీయ నేతల విగ్రహాలకు కాదని అన్నారు.

మీకు ఎన్టీఆర్ అంటే నిజంగా ప్రేమ, గౌరవం ఉంటే.. మీ సొంత డబ్బులతో లేదా మీ పార్టీకి విరాళాల రూపంలో వచ్చిన సొమ్ముతో ఏర్పాటు చేయించాలన్నారు. అలా చేస్తే ఎవరూ అభ్యంతరం తెలియజేయవని.. ఇలాంటి విగ్రహాలను ప్రభుత్వ ధనం రూపాయి కూడా ఉపయోగించడానికి లేదన్నారు.

పేదవాడి ఆకలి తీర్చడమే నిజమైన తెలుగోడి గర్వం.. యువతకు ఉపాధి కల్పించడమే తెలుగు వైభవమని రామచంద్రయాదవ్ అన్నారు. గ్రంథలయాలను అభివృద్ధి చేయడం, ప్రభుత్వ పాఠశాలల్లో లైబ్రరీలు, రీసెర్చి సౌకర్యాల మెరుగుదలను చేపట్టాలని సూచించారు. ఇలా కాదని విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం ఒక్క అడుగు ముందుకు వేసినా.. ప్రజాధనంతో ఏ విగ్రహం కూడా ఏర్పాటు చేయకుండా బీసీవై పార్టీ ఉద్యమం చేపడుతుందని రామచంద్రయాదవ్ హెచ్చరించారు.

# సంక్రాంతి సెలవు రోజుల్లో కూడా,,, ఆ ఉద్యోగులు పని చేయాల్సిందే



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 11, రెండు తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి మొదలైంది. శనివారం నుంచి స్కూల్ విద్యార్థులకు సంక్రాంతి సెలవులు ఇచ్చారు. దీంతో శనివారం ఉదయం నుంచే హైదరాబాద్‌లో ఉన్న వారు ఊర్లకు ప్రయాణం అయ్యారు. హైదరాబాద్–విజయవాడ హైవే మీద విపరీతమైన రద్దీ ఉంది. ఇదిలా ఉంటే విద్యార్థులకు మాత్రమే కాక ప్రభుత్వ ఉద్యోగులకు కూడా సంక్రాంతి సందర్భంగా భారీగా సెలవులు వచ్చాయి. దీంతో వారు కూడా సొంతూళ్లకు ప్రయాణం అవుతున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ ఉద్యోగులు సెలవు రోజుల్లో కూడా పని చేయాల్సిందే అని ఆదేశాలు జారీ చేసింది.

సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐదు రోజుల పాటు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ప్రకటించినప్పటికీ, సచివాలయాలు మాత్రం తప్పనిసరిగా పనిచేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. పలు జిల్లాల్లో మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని వార్డు సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలకు లిఖితపూర్వకంగా, మౌఖికంగా ఈ సూచనలు జారీ చేశారు. పండుగ రోజులతో పాటు వారాంతాల్లో కూడా సచివాలయాల్లో కనీసం ఒక ఉద్యోగి అయినా విధుల్లో ఉండేలా చూడాలని తెలిపారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అయితే, సెలవుల్లో పనిచేసే ఉద్యోగులకు ఇతర పనిదినాల్లో అదనపు సెలవులు ఇవ్వకపోవడాన్ని గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి.

తాజా ఆదేశాల ప్రకారం, సంక్రాంతి పండుగ సెలవుల్లో కూడా సచివాలయాలు తెరిచే ఉండాలి. ప్రతి వార్డు సచివాలయంలో కనీసం ఒక ఉద్యోగి అయినా సరే విధులకు హాజరు కావాలి. ఈ నిబంధనను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ నిర్ణయంపై గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగ సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. సెలవు దినాల్లో పనిచేసినందుకు గాను, వారికి ఇతర పనిదినాల్లో అదనపు సెలవులు కల్పించడం లేదు. ఈ నిర్ణయాన్ని సచివాలయ ఉద్యోగులు తప్పుబడుతున్నారు. ఇది ఉద్యోగులకు అన్యాయం చేయడమే అని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ అంశంపై ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

# యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

## జ్యోతి ఫౌండేషన్ లో వృద్ధులకు రగ్గులు, పండ్లు పంపిణీ



క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా : భారతదేశ గొప్పతనాన్ని నూటముప్పై సంవత్సరాల క్రితమే నలుదిశలు చాటి చెప్పటంతో పాటు యువతకు స్ఫూర్తినిచ్చి మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద నవ చైతన్య వివేకా సేవా సమితి అధ్యక్షులు నోముల వెంకట చలపతి, తెలంగాణ కు చెందిన ఉపాధ్యాయులు విప్పర్ల రమేష్ లు పేర్కొన్నారు. స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా ఆదివారం పన్నాడు జిల్లా సత్తెనపల్లి జ్యోతి ఫౌండేషన్ లో వృద్ధులకు రగ్గులు , పండ్లు పంపిణీలో వారు మాట్లాడారు. అలాంటి స్వామి వివేకానంద 25 అడుగుల విగ్రహం సత్తెనపల్లిలో ఉంటం మనందరికి గర్వకారమణి వారు పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు వివేకానంద విగ్రహం వద్ద163 వ వివేకానంద జయంతి కార్యక్రమం, స్వీట్లు పంపిణీ చేస్తున్నామని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.. లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ మాట్లాడారు. అనంతరం వృద్ధులకు రగ్గులు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విప్పర్ల రమేష్, మిరియాల వెంకటయ్య లు ఫౌండేషన్ నిర్వాహకులు కుమారికి రూ. వెయ్యి చొప్పున రూ. 2 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమం విప్పర్ల పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



పెద్దవడుగురు క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 11 రిపోర్టర్ సి. రాము : అనంతపురం జిల్లా పెద్దవడుగురు మండలం పరిధిలోని రామరాజపల్లి గ్రామంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ప్రదర్శించిన ధైర్య సాహసాలు అనన్య సామాన్యమైనవని కీర్తించారు. ఆ మహనీయుని జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. వడ్డె ఓబన్న జయంతిని పురస్కరించుకుని ఆదివారం వడ్డెర్ల సంఘం ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సుధాకర్,కర్ణ, శివ, గణేష్, జన్న నారాయణస్వామి, మల్లికార్జున, శివరామ్,ధన, అర్జున్,వెంకట స్వామి, చంద్రకృష్ణ,చిన్న పాపన్న, రామచంద్ర,వంశీ,అరుణ్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కులకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదు ఐహెచ్ఆర్ఎఫ్

క్రైమ్ కౌంటర్ న్యూస్ : నంద్యాల మానవ హక్కులకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్ కె. కంబగిరి స్వామి. హెచ్చరించారు ఆదివారం ఆయన నంద్యాల పట్టణంలోని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన మానవ హక్కులను సక్రమంగా సద్వినియోగం చేసుకొని స్వేచ్ఛగా జీవించాలని కోరారు. ఎంతటి స్థాయి వ్యక్తికైనా మానవ హక్కులకు ఉల్లంఘన కలిగిస్తే జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు



## బత్తుల బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు





**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల. పులిమెల మాణిక్యం.** బ్రిటిష్ పాలకుల గుండెల్లో నిద్రపోయిన స్వాతంత్ర్య సమరయోధుడు,వడ్డెర కులం ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న జయంతి వేడుకలు మాచర్లలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.వడ్డెర సంఘం నాయకులు బత్తుల బాబురావు (వకీల్ సాబ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీగా కుల బాంధవులు పాల్గొని ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.జై ఓబన్న జై వడ్డేర అనే నినాదాలతో పరిసర ప్రాంతాలు మారుమోగిపోయాయి,ఆయన చేసిన పోరాటాలను స్మరించుకుంటూ బత్తుల బాబురావు మాట్లాడుతూ బ్రిటిష్ సైన్యాన్ని గడగడలాడించిన వీర వడ్డే ఓబన్న చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని.ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యంలో సేనాధిపతిగా ఉండి, దేశం కోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి ఆయన,కేవలం ఒక కులానికే పరిమితం కాకుండా,ఆయన చేసిన త్యాగాన్ని ప్రభుత్వం అధికారికంగా గుర్తించి,పాఠ్యపుస్తకాల్లో ఆయన చరిత్రను చేర్చాలి"అని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా వడ్డేర కుల అభివృద్ధి కోసం, వడ్డే ఓబన్న జయంతిని ప్రభుత్వమే అధికారికంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నందున.వడ్డెర కార్పొరేషన్‌కు తగినన్ని నిధులు కేటాయించి కులస్తులను ఆర్థికంగా ఆదుకోవాలి.నగరాల్లోని ప్రధాన కూడళ్లలో ఓబన్న విగ్రహాలను ఏర్పాటు చేయాలి.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ వేముల నాగయ్య,అడ్వకేట్ ఉప్పు లక్ష్మీనారాయణ,మంజుల అంకయ్య,ఓర్సు క్రాంతి కుమార్,చల్లా రాజారత్నం,గుంజా కృష్ణ,ఉప్పుతోళ్ల భవానీ ప్రసాద్,బత్తుల భవాని ప్రసాద్, బత్తుల శివ,కొమెర శ్రీను, రమణయ్య,యువజన సంఘాల ప్రతినిధులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చివరగా, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి వేడుకలను ముగించారు.వడ్డే ఓబన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## మాచర్ల మార్కును నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రామిశెట్టి బాబురావు.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం,ముటుకూరు గ్రామ ఎస్సీ కాలనీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమాని,కార్యకర్త అయిన మాచర్ల మార్కు గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు.ఈ నేపథ్యంలో ముటుకూరు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రామిశెట్టి బాబురావు,కొల్లి వెంకటేశ్వర్లు(కొండలు) ఆదివారం స్థానిక ఎస్సీ కాలనీ నాయకులతో కలిసి పార్దేవ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బాబురావు మార్కు కుటుంబానికి మట్టి ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయాన్ని 5000 రూపాయలు అందజేసి కుటుంబ సభ్యులును పరామర్శించి వారికి మనో ధైర్యం కల్పించారు.మార్కు మృతి ఎంతో బాధాకరం అన్నారు.కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. పరామర్శించిన వారిలో స్థానిక ముటుకూరు ఎస్సీ కాలనీ వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు మహిళలు,అభిమానులు తదితరులు ఉన్నారు.

## పోలవరం-నల్లమల లింక్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో పిటిషన్ నేపథ్యంలో న్యాయ బృందంతో నిమ్మల రామానాయుడు సమీక్ష




పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరగనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం న్యాయపోరాటానికి పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోంది. ఈ కేసులో రాష్ట్రం తరఫున బలమైన వాదనలు వినిపించేందుకు సిద్ధం కావాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు న్యాయ బృందాన్ని, ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన ఈ అంశంపై సీనియర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించనున్నారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ ఈ కేసుకు సంబంధించిన అన్ని రికార్డులను, కీలకమైన సమాచారాన్ని వెంటనే న్యాయవాదుల బృందానికి అందించాలని అధికారులను ఆదేశించారు. జలవనరుల శాఖ ప్రత్యేక కార్యదర్శి సాయి ప్రసాద్, సలహాదారు వెంకటేశ్వరరావు, ఇంజినీర్-ఇన్-చీఫ్ నరసింహమూర్తి, అంతర్రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, న్యాయవాదులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఏటా గోదావరి నది నుంచి సుమారు 3000 టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతోందని, అందులో నుంచి కేవలం 200 టీఎంసీల నీటిని మాత్రమే ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు తరలించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వివరించారు. దిగువ రాష్ట్రంగా మిగులు జలాలను వాడుకునే హక్కు గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ అవార్డు ప్రకారమే ఆంధ్రప్రదేశ్‌కు ఉందని ఆయన స్పష్టం చేశారు.మేం స్నేహ హస్తం అందిస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసేలా కోర్టుకు వెళ్లడం విచారకరం అని మంత్రి నిమ్మల వ్యాఖ్యానించారు. సముద్రంలో కలిసిపోతున్న నీటిని కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమను సస్యశ్యామలం చేయడానికి వాడుకోవడంలో తప్పేంటని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఇతర రాష్ట్రాల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని, కేవలం మిగులు వరద జలాలను మాత్రమే వినియోగించుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు. ఇప్పటికే ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని, వారి సూచనల మేరకు మార్పులు చేస్తున్నామని తెలిపారు.ప్రస్తుతం డీపీఆర్ కోసం పిలిచిన టెండర్లు కేవలం ప్రాథమిక సన్నాహక చర్యలు మాత్రమేనని, అన్ని చట్టపరమైన అనుమతులు పొందిన తర్వాతే ప్రాజెక్టు పనులను ప్రారంభిస్తామని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. మరోవైపు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గతవారం తేల్చిచెప్పారు. ఏపీ ప్రతిపాదనలు గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్-1980 అవార్డుకు, అంతర్రాష్ట్ర జల నిబంధనలకు స్పష్టమైన ఉల్లంఘన అని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇరు రాష్ట్రాల వాదనల మధ్య సుప్రీంకోర్టు విచారణ కీలకంగా మారింది



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జ్:** ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. +శీజ్.రిజి:నెశీ.366/25.వారి. ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్ :డా!జయ ప్రకాష్ గంజికుంట.( పిడుగురాళ్ల.ఎ. పి. )వారి ఆధ్వర్యంలో. పల్నాడు జిల్లా వినుకొండ టౌన్ సెవెంత్ డే చర్చి.పి.డి.పి.ఫ్.పల్నాడు జిల్లా. వైస్ ప్రెసిడెంట్.రెవ: అమర్తపూడి యెహోషువ అధ్యక్షతలో. పి. డి. పి. ఫ్. పల్నాడు జిల్లా గౌరవ అడ్వైజర్ రెవ: వర్ల రాంబాబు నేతృత్వంలో. వినుకొండ నియోజకవర్గం మండలాల లీడర్లు దైవ సేవకుల సదస్సు. జరిగినది. ఈ కార్యక్రమములో. పాస్టర్. బి. నిత్యజీవరావు ( విజయవాడ) పాల్గొని వాక్య సందేశం అందించారు. ఈ సదస్సులో. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్.బిషప్ :జయ ప్రకాష్. పాల్గొన్న లీడర్లను ఉద్దేశించి మాట్లాడుతూ. ఈ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు పాల్గొన్న సేవకులకు కుటుంబాలకు సంఘాలకు తెలియజేసి. ఈ క్రొత్త సంవత్సరంలో అందరికి దేవుని ఆశీర్వాదాలు.కలగాలని.అభివృద్ధి సంఘాలలో దేవుడు జరిగించాలని కోరారు ఇప్పటివరకు జిల్లాస్థాయి ఫెలోషిప్ లో జరిగిన కార్యక్రమాలకు వినుకొండ నియోజకవర్గంలో లీడర్లైన వారు అందించిన ప్రోత్సాహం సహకారానికి. ఏ.పీ స్టేట్ మెయిన్ బాడీ కమిటీ తరఫున. ప్రభువు పేరిట కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే. ఇప్పటి వరకు జిల్లా స్థాయి అయిన పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్సు ఫెలోషిప్ లో కొనసాగిన మనం. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. ఏ.పీ స్టేట్ రిజిస్ట్రేషన్ జరిగించి ఫెలోషిప్. ను కొనసాగించటానికి. మనకి చూపిన ప్రభువు కృపను బట్టి దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నానన్నారు . ఈ 2026వ సంవత్సరములో లీడర్లందరూ అనేకమంది దైవ సేవకుల కొరకు పని చేయాలి గవర్నమెంట్ ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందరి సేవకులకు. ఏ.పీ. స్టేట్ ఫెలోషిప్ ద్వారా.అందేలా చూడాలని. కోరారు. గౌరవ వేతనము సేవకులకు అందించాల్సిన పెండింగ్ అమౌంట్. క్రిస్మస్ పండక్కి ప్రభుత్వం వారు. సేవకులకు అకౌంట్లో జమ చేసినందుకు ప్రభుత్వానికి సేవకులందరి తరపున. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులకు గౌరవనీయులు.నారా చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈసారి క్రొత్త వారి కూడా గౌరవ వేతనము పొందుకొనే అవకాశం ప్రభుత్వం వారు కల్పించేటట్లుగా పాటుపడుతా మనీ తెలియజేశారు. లీడర్లందరూ కూడా సేవకులు అందరూ దరఖాస్తులు పెట్టుకోవడానికి సరైనటువంటి డాక్యుమెంట్స్. రెడీగా ఉంచుకునేటట్లు అందరికీ అవగాహన కల్పించాలని. కోరారు. లీడర్లందరూ ఫెలోషిప్ కొరకు నిబద్ధతకలిగి ఐక్యతతో పనిచేయాలని కోరారు. ఈ సదస్సులో పాల్గొన్న. ఫెలోషిప్ లీడర్లు అయినటువంటి వారందరికీ. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్.ఎ. పి. స్టేట్. ఆనర్బల్ చీఫ్ అడ్వైజర్. రెవ: ఫాదర్. ఇన్నయ్య బెల్లంకొండ అండ్. ఎ. పి. స్టేట్.జనరల్ సెక్రెటరీ. రెవ:జి. ప్రకాష్. అండ్. మెయిన్ బాడీ కమిటీ ద్వారా. ఎ. పి. యు. పి. యఫ్. స్టేట్.ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్: జయప్రకాష్ నూతన వస్త్రాలు సేవకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో. ఎ. పి. యు. పి. ఫ్. పల్నాడు జిల్లా.గౌరవ అడ్వైజర్ యస్. ప్రేమయ్య . వినుకొండ నియోజకవర్గం. ట్రెజరర్. యస్. కె.నతనేయులు. సెక్రటరీ. పాస్టర్.పి. ప్రభాకర్. డైరెక్టర్. రెవ.జక్కరయ్య. వినుకొండ టౌన్ ప్రెసిడెంట్. రెవ:పి. ఇమ్మానేయులు. ఈపూరు మండలం ప్రెసిడెంట్.బాలయ్య.బొల్లాపల్లి మండలం ప్రెసిడెంట్. రెవ :యస్. ఆదాం. శావల్యాపురం మండలం ప్రెసిడెంట్. పాస్టర్.జె. యోహాను. వినుకొండ రూరల్ ప్రెసిడెంట్. రెవ.టీ. నాగేశ్వరరావు. వినుకొండ.టౌన్ డైరెక్టర్. సెవెంత్ డే చర్చి పాస్టర్.ఐజక్ అండ్ లీడర్లు. పాస్టర్.పి. ఎలీషా.జయ బాబు. జేమ్స్. ఆనంద్ పాల్, ఎం. దానియేలు.గౌరీ నాయక్. ఆశియ్య. లింగారావు. మార్కు ప్రభుదాస్. తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవారత్న అవార్డును అందుకున్న మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి





**క్రైమ్ కౌంటర్ న్యూస్ :బనగానపల్లె** బనగానపల్లె మండల కేంద్రంలోని మాల సంఘాల జేఏసీ కార్యాలయంలో మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవారత్న అవార్డు ప్రధానం చేసినట్లు మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లెల వెంకట్రావు మరియు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ చైర్మన్ జి అరుణ్ కుమార్ గారు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ ఆదివారం నాడు బనగానపల్లె పట్టణంలో మాల మహానాడు కార్యాలయంలో మాల సంఘాల జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా మాల మహానాడు ధ్యంలో దళిత బహుజన హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేశానని ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ గా పని చేశానని మానవ హక్కుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సేవలందిస్తున్నట్లు తెలియజేశారు అవార్డు రావడానికి కృషిచేసిన మల్లెల వెంకట్రావు గారికి గోర్ల అరుణ్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు బి మద్దిలేటి రాష్ట్ర కార్యదర్శి మారం నాగరాజు జిల్లా కార్యదర్శి కేశవుడు మైనార్టీ హక్కుల పోరాట సమితి బనగానపల్లె నియోజకవర్గం అధ్యక్షుడు గాజుల గౌస్ పీరా తదితరులు పాల్గొన్నారు

## న్యాయ కళాశాల విద్యార్థుల ఫ్రీ లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమం

**జనవరి 11 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రొంపిచర్ల మండల కేంద్రంలో ఆదివారం ఎంఏఎం న్యాయ కళాశాల విద్యార్థులు ఫ్రీ లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవసరమైన చట్టాలు, న్యాయ హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చైర్మన్ రామ శేషగిరిరావు, ప్రిన్సిపల్ వీరబ్రహ్మం, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని వారు సూచించారు.


# సినిమా



## ఉదయ్ కిరణ్ ఆ సినిమా చేయను అన్నాడు..

టాలీవుడ్ ఇండస్ట్రీలో వెర్సటైల్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ రవిబాబు. ఎన్నో చిత్రాలతో నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా తనదైన ముద్ర వేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన.. తన వ్యక్తిగత జీవితంలోని కీలక అంశాలను వెల్లడించారు. అలాగే తన కెరీర్ లో సోగ్గాడు సినిమా గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ సినిమాను రూ. 2.75 కోట్ల బడ్జెట్‌తో నిర్మించగా.. తొలి వారంలో రూ. 1.50 కోట్లు, రెండో వారంలో రూ. 70–75 లక్షలు వసూలు చేసిందని, శాటిలైట్ హక్కుల ద్వారా కూడా లాభాలు తెచ్చిపెట్టిందని అన్నారు. సోగ్గాడు చిత్రం వాస్తవానికి ఆ కాలంలో అగ్రతారలైన తరుణ్, ఉదయ్ కిరణ్, ఆర్తి అగర్వాల్‌లతో చేయాలని ప్లాన్ చేసుకున్నానని అన్నారు. సినిమా చేయడానికి తరుణ్, ఆర్తి అగర్వాల్‌లు సినిమా చేయడానికి అంగీకరించగా, ఉదయ్ కిరణ్ మాత్రం ఒప్పుకుంటానని, చేయనని పలుమార్లు తన నిర్ణయాన్ని మార్చుకున్నారని చెప్పారు. ఉదయ్ కిరణ్ మద్రాస్‌లో సినిమా చేస్తానని చెప్పడంతో, రవిబాబు సురేష్ బాబుకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. అయితే, సురేష్ బాబును కలిసిన ఉదయ్ కిరణ్ అనూహ్యంగా సినిమా చేయనని చెప్పడంతో రవిబాబు, సురేష్ బాబు ఇద్దరూ ఆశ్చర్యపోయారు.దీంతో కోపంతో "నువ్వు చేయకపోతే ఏంటి, ఇంకెవరినో పెట్టి నేను చేస్తాను" అని తాను తీసుకున్న నిర్ణయమే సినిమా ఫ్లాప్ కావడానికి కారణమని అన్నారు. ఉదయ్ కిరణ్ స్థానంలో హిందీ నటుడు జుగల్ హన్స్‌రాజ్‌ను తీసుకువచ్చినట్లు తెలిపారు. సోగ్గాడు అసలు క్లైమాక్స్ చాలా భిన్నంగా ఉండేదని రవిబాబు చెప్పారు. రైల్వే స్టేషన్‌లో రెండు వేర్వేరు దిశల్లో వెళ్లే రైళ్లలో తరుణ్, ఉదయ్ కిరణ్ ఉంటారు. అమ్మాయి తరుణ్ దగ్గరికి వచ్చి తన మొదటి ప్రేమ ఉదయ్ కిరణ్ అని, తరుణ్ కేవలం సహాయం మాత్రమే చేశాడని చెబుతుంది. తరుణ్ కూడా ఉదయ్ కిరణ్ వద్దకే వెళ్లమని సలహా ఇస్తాడు. అయితే ఉదయ్ కిరణ్, తరుణ్ అంత గొప్పవాడు కాదని, తనకంటే తరుణే అమ్మాయిని బాగా చూసుకుంటాడని చెప్పడంతో అమ్మాయి ఎటు వెళ్లాలో తెలియక మధ్యలో కూర్చుని ఏడుస్తూ ఉంటుందని, చివరకు ఆమె ముందు గులాబీ పువ్వు పడుతుందని, అది ఎవరు వేసిందీ చెప్పకుండా సినిమా ముగుస్తుందని అసలు క్లైమాక్స్ వివరించారు. అయితే, ప్రిడిక్టబిలిటీ కారణంగా ఈ క్లైమాక్స్ మార్చాల్సి వచ్చిందని, అది తామంతా కలిసి చేసిన తప్పేనని రవిబాబు అంగీకరించారు. కష్టమైనా, నష్టమైనా ఉదయ్ కిరణ్‌నే ఒప్పించి ఉండాలని లేదా అసలు సినిమానే తీసి ఉండకూడదని అభిప్రాయపడ్డారు.ఉదయ్ కిరణ్, తరుణ్ ఒకే స్థాయి నటులు కావడం వల్ల వారి మధ్య ఒక అమ్మాయి ఉన్న ప్రేమకథ ఆసక్తికరంగా ఉండేదని, అయితే జుగల్ హన్స్‌రాజ్‌ను పెట్టడం వల్ల కథలో అసమతౌల్యం ఏర్పడిందని, అమ్మాయి తరుణ్‌తోనే వెళ్తుందని ప్రేక్షకులు సులువుగా ఊహించగలిగారని రవిబాబు వివరించారు.





## తినేముందు ఇవి తప్పక తెలుసుకోండి..

బొప్పాయి.. జీర్ణక్రియను మెరుగుపరచడం నుండి బరువు తగ్గడం వరకు దీని వల్ల కలిగే ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. అయితే చలికాలం రాగానే చాలామంది బొప్పాయిని తినడానికి వెనుకాడతారు. దీనికి చల్లబరిచే స్వభావం ఉండటం వల్ల జలుబు, దగ్గు వస్తుందని భయపడుతుంటారు. మరి చలికాలంలో బొప్పాయి తినడం సురక్షితమేనా? ఢిల్లీలోని +ుదీ హాస్పిటల్ మాజీ పోషకాహార నిపుణురాలు డాక్టర్ అనామిక గౌర్ ఈ విషయంపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.చలికాలంలో బొప్పాయి ఎందుకు అవసరం?

సాధారణంగా చలికాలంలో మన శారీరక శ్రమ తగ్గుతుంది. దీనివల్ల మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ సమయంలో బొప్పాయి మనకు ఒక మంచి స్నేహితుడి లాగా పనిచేస్తుంది.

జీర్ణక్రియకు అమృతం: బొప్పాయిలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ ఆహారాన్ని త్వరగా అరిగించేలా చేస్తుంది. పేగులను శుభ్రంగా ఉంచి గ్యాస్, ఎసిడిటీ సమస్యలను తగ్గిస్తుంది.రోగనిరోధక శక్తి: ఇందులో విటమిన్–సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చలికాలంలో వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్ని రక్షిస్తాయి.

బరువు నియంత్రణ: చలికాలంలో కేలరీలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తింటుంటాం. బొప్పాయిలో ఫైబర్ ఎక్కువ, కేలరీలు తక్కువ. ఇది ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచి, అనవసరమైన ఆకలిని తగ్గిస్తుంది.

ఎప్పుడు, ఎంత తినాలి?

బొప్పాయి ప్రయోజనాలు అందాలంటే సరైన సమయంలో, సరైన మోతాదులో తీసుకోవడం ముఖ్యం. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల శరీరానికి పూర్తి పోషకాలు అందుతాయి. రోజుకు 5 నుండి 6 ముక్కలు లేదా సుమారు 200 గ్రాములకు మించి తీసుకోకపోవడం మంచిది.

చలికాలంలో పాటించాల్సిన నియమాలు:

బొప్పాయి ఆరోగ్యకరమైనదే అయినా చలికాలంలో జాగ్రత్తలు తప్పనిసరి.

ఫ్రిజ్ నుండి తీసిన వెంటనే తినవద్దు: చల్లని బొప్పాయిని తినడం వల్ల గొంతు సమస్యలు రావచ్చు. తినడానికి గంట ముందే ఫ్రిజ్ నుండి తీసి, గది ఉష్ణోగ్రతకు వచ్చాక తినాలి.

జలుబు ఉంటే దూరం ఉండాలి: ఇప్పటికే తీవ్రమైన జలుబు, దగ్గు లేదా ఆస్తమా వంటి సమస్యలు ఉన్నవారు ఈ పండును నివారించడం ఉత్తమం. ఒకవేళ తినాలనిపిస్తే, తిన్న తర్వాత కొద్దిగా గోరువెచ్చని నీరు తాగాలి.

మితంగా తినండి: మీ శరీర తత్వం చల్లనిదైతే, అతిగా తినకుండా జాగ్రత్త పడండి.



## ఆలూ తింటే బరువు పెరుగుతారా?

ఆలూ తినడానికి అందరూ ఇష్టపడుతారు. కానీ ఆరోగ్యం, బరువు విషయానికి వస్తే, బంగాళాదుంపలను జనాలు తరచుగా దూరం పెడుతూ ఉంటారు. ఎందుకంటే వీటిలో ఉండే అధిక పిండి పదార్థం తినడం వల్ల ఊబకాయం వంటి సమస్యలు పెరుగుతాయని చాలా మంది అనుకుంటారు. అందుకే చాలా మంది బంగాళాదుంపలకు దూరంగా ఉంటారు. కానీ బంగాళాదుంపలు నిజంగా అంత అనారోగ్యకరమైనవా? అంటే కాదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. హెల్త్‌లైన్ వెబ్‌సైట్ ప్రకారం, ఆలుగడ్డలను సరైన రీతిలో, సరైన పరిమాణంలో తింటే అవి ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయంటున్నారు. అయితే, ఇది మీరు వాటిని ఎలా వండుతున్నారు. ఎంత తీసుకుంటారు అనే దానిపై ఆధారపడి ఉ ంటుంది.అపోహ 1: బంగాళాదుంపలు కేవలం కేలరీలు మాత్రమే

బంగాళాదుంపలలో ఎటువంటి పోషకాలు ఉండవని.. వాటిలో కేవలం కేలరీలు మాత్రమే ఉంటాయని చాలా మంది అనుకుంటారు. కానీ అది నిజం కాదు. బంగాళాదుంపలలో సహజ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటుంది. వాటిలో విటమిన్ సి, విటమిన్ బి6, పొటాషియం కూడా పుష్కలంగా ఉంటాయి. దీని అర్థం అలూలో కేవలం కార్బోహైడ్రేట్లు లేదా స్టార్చ్ మాత్రమే కాదు, అనేక ముఖ్యమైన పోషకాలు కూడా ఉన్నాయని. ఇవన్నీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

అపోహ 2: బంగాళాదుంపలు తినడం వల్ల బరువు పెరుగుతుంది

ఆలూ తినడం వల్ల బరువు పెరగుతామని చాలా మంది అనుకుంటారు. కానీ వాటిని సైరన విధానంలో వండితే అలాంటి సమస్యే ఉండదు. ఆలూతో మీరు ఫ్రెంచ్ ఫ్రైస్, కట్లెట్స్, టిక్కీస్ వంటివి చేసుకొని తింటే మీరు బరువు పెరుగుతారు. ఎందుకంటే ఆలూను డీప్–ఫ్రై చేయడం వల్ల అందులో కొవ్వు, కేలరీలు పెరుగుతాయి. కాబట్టి ఇవి బరువు పెరగడానికి కారణం అవుతాయి. అలా కాకుండా ఉడికించిన, కాల్చిన, బేక్ చేసిన లేదా గ్రిల్ చేసిన బంగాళాదుంపలు తినడం ఉత్తమంగా ఉ ంటుంది. ఎందుకంటే ఇందులో కొవ్వు, కేలరీలను తక్కువ ఉంటాయి.

అపోహ 3: మధుమేహం ఉన్నవారు ఆలూ తినకూడదు:

ఆలూలో ఎక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (+×) ఉంటుందనేది నిజం, ఇది రక్తంలో చక్కెరను పెంచుతుంది. అయితే, ఇక్కడ అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే.. బ్లడ్‌లో షుగర్ లెవల్స్ పెరగడమనేది.. మీరు ఆలూను తినే విధానం, తీసుకునే పరిమాణంపై ఆధారపడి ఉంటుంది. అవును ఆలూను ఉడకబెట్టడం వల్ల వాటి పిండి పదార్థం నిరోధక పిండిగా మారుతుంది, ఇది ఫైబర్ లాగా పనిచేస్తుం. రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా నిరోధిస్తుంది.

## వన్డేల్లో ఓపెనర్‌గా అత్యధిక సిక్సర్ల రికార్డు సృష్టించిన రోహిత్ శర్మ

భారత స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ మరో ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. వన్డే క్రికెట్‌లో ఓపెనర్‌గా అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఆదివారం బరోడా క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో హిట్‌మ్యాన్ ఈ అరుదైన ఘనతను అందుకున్నాడు. ఈ క్రమంలో వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్ రికార్డును అధిగమించాడు.301 పరుగుల లక్ష్య ఛేదనలో కెప్టెన్ శు భ్‌మన్ గిల్‌తో కలిసి రోహిత్ ఇన్నింగ్స్ ఆరంభించాడు. ఆరో ఓవర్లో మొదటి సిక్స్ కొట్టిన రోహిత్, ఆ తర్వాతి ఓవర్లో కైల్ జేమీసన్ బౌలింగ్‌లో మరో భారీ సిక్స్ బాది రికార్డును సొంతం చేసుకున్నాడు. ఈ సిక్సర్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో 650 సిక్సర్లు పూర్తి చేసుకున్న తొలి ఆటగాడిగా కూడా నిలిచాడు. అయితే, ఈ మెరుపు ఆరంభాన్ని రోహిత్ భారీ ఇన్నింగ్స్‌గా మలచలేకపోయాడు. 29 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 26 పరుగులు చేసి జేమీసన్ బౌలింగ్‌లోనే ఔటయ్యాడు.ఈ మ్యాచ్‌కు ముందు వరకు ఓపెనర్‌గా క్రిస్ గేల్ 328 సిక్సర్లతో అగ్రస్థానంలో ఉండగా, తాజా మ్యాచ్‌లో రోహిత్ (329) ఆ రికార్డును బద్దలు కొట్టాడు. గతేడాది దక్షిణాఫ్రికా సిరీస్‌లో షాహిద్ అఫ్రిది రికార్డును బ్రేక్ చేసి, వన్డేల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాడిగా రోహిత్ నిలిచిన విషయం తెలిసిందే.ఇక మ్యాచ్ విషయానికొస్తే, తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 300 పరుగులు చేసింది. ఓపెనర్లు డెవాన్ కాన్వే, హెన్రీ నికోల్స్ శుభారంభం అందించగా, డారిల్ మిచెల్ రాణించాడు. భారత బౌలర్లు చివర్లో పుంజుకుని కివీస్‌ను భారీ స్కోరు చేయకుండా కట్టడి చేశారు.




## రికార్డుల వేటలో కింగ్ కోహ్లీ..

భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ తన అద్భుతమైన కెరీర్‌లో మరో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. తాజాగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌తో కోహ్లీ తన వన్డే కెరీర్‌లో 309వ మ్యాచ్ ఆడుతూ, మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ (308 మ్యాచ్‌లు) రికార్డును అధిగమించారు. టీమిండియా తరపున అత్యధిక వన్డేలు ఆడిన ఆటగాళ్ల జాబితాలో కోహ్లీ ఇప్పుడు ఒక మెట్టు పైకి ఎగబాకారు. ఫిట్‌నెస్ విషయంలో యువ ఆటగాళ్లకు సైతం సవాలు విసిరే విరాట్, మూడు పదుల వయసు దాటినా అదే ఉత్సాహంతో మైదానంలో పరుగుల వరద పారిస్తున్నారు.

భారత క్రికెట్ చరిత్రలో అత్యధిక వన్డేలు ఆడిన ఆటగాడిగా మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ 463 మ్యాచ్‌లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. సచిన్ తర్వాత ఎంఎస్ ధోనీ (347), రాహుల్ ద్రవిడ్ (340), మహమ్మద్ అజహరుద్దీన్ (334) వంటి దిగ్గజాలు ఈ జాబితాలో కోహ్లీ కంటే ముందున్నారు. ప్రస్తుత ఫామ్ మరియు నిలకడను చూస్తుంటే, కోహ్లీ త్వరలోనే అజహరుద్దీన్ మరియు ద్రవిడ్ రికార్డులను కూడా తుడిచిపెట్టే అవకాశం ఉంది. భారత క్రికెట్‌లో అత్యంత ప్రభావవంతమైన ఆటగాడిగా కోహ్లీ ప్రస్థానం అప్రతిహతంగా కొనసాగుతోంది.

అయితే, విరాట్ కోహ్లీ మున్ముందు ఎన్ని రికార్డులు సృష్టించినా, ఎంఎస్ ధోనీ పేరిట ఉన్న 347 వన్డేల రికార్డును అందుకోవడం ఒక పెద్ద సవాలుగా కనిపిస్తోంది. ప్రస్తుతం కోహ్లీ తన 309వ మ్యాచ్ ఆడుతుండగా, ధోనీ రికార్డును చేరుకోవడానికి ఇంకా 39 మ్యాచ్‌లు అవసరం. ఒకవేళ కోహ్లీ 2027 వన్డే వరల్డ్ కప్ వరకు తన కెరీర్‌ను కొనసాగించినప్పటికీ, ఏడాదికి భారత్ ఆడే వన్డే మ్యాచ్‌ల సంఖ్య పరిమితంగా ఉ ండటం వల్ల ధోనీని అధిగమించడం అంత సులభం కాకపోవచ్చు. కేవలం ఫిట్‌నెస్ మాత్రమే కాకుండా, జట్టు మేనేజ్‌మెంట్ తీసుకునే వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ నిర్ణయాలపై కూడా ఇది ఆధారపడి ఉంటుంది.

ఏది ఏమైనా, భారత క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడిగా విరాట్ కోహ్లీ తన ముద్రను పదిలం చేసుకుంటున్నారు. కేవలం గణాంకాల పరంగానే కాకుండా, మ్యాచ్ గెలిపించే ఇన్నింగ్స్‌లు ఆడటంలో ఆయనకు ఆయనే సాటి. గంగూలీని దాటి ముందుకు సాగుతున్న కోహ్లీ, రాబోయే రోజుల్లో మరిన్ని చారిత్రాత్మక విజయాలను టీమిండియాకు అందించాలని అభిమానులు కోరుకుంటున్నారు. 2027 ప్రపంచకప్ నాటికి కోహ్లీ ఏ స్థానంలో నిలుస్తారో చూడాలన్న ఆసక్తి క్రికెట్ ప్రపంచంలో నెలకొంది.




Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jaganna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.